Naidu backstabbed the party founder NTR and usurped his political legacy. The YSRCP minister claimed that Janasena leader Nadendla Manohar is allegedly taking cues from Naidu, so he would end up deceiving Pawan Kalyan and inherit his party and people's support. Amarnath likened Naidu to elder Katappa (a famous character from Prabhas-starrer Bahubali movie) and Manohar to younger Katappa. The state minister further said Andhra Pradesh's per capita income has increased to the 9th position under Jagan's administration, a significant climb from the 17th spot during Chandrababu's regime. Nearly 13 lakh people have been provided employment through MSME, he said. In the recent cabinet meetings, the chief minister YS Jagan Mohan Reddy has given his nod to Rs 20,000 worth investments in the state. The government is adding four new ports to the existing six ports. Similarly, the YSRCP government is developing 10 fishing harbours in the state, Amarnath added.

Serious doubts over Naidu's Medical report: Sajjala

in (Rajahmundry central) jail, he and his party kept talking about the health problems and when he walked out of the jail, Naidu took out a huge rally and engaged in party-related affairs," Sajjala lamented.
Reading from Naidu's medical report which recommended that wherever the opposition leader foes, an ACLS ambulance with a doctor and technician should follow him, Sajjala raised doubts if the report was prepared by doctors or political leaders. He said if Naidu requires immediate medical intervention then the doctors should not waste time in providing treatment to him. The government advisor suspected the language of the medical report and demanded that it should be placed before the members of the medical board for further discussion.

SDSC: AP HC reserves verdict on Naidu's regular bail plea

General Ponnavolu Sudhakar Reddy representing the CID in the court vehemently opposed the bail and said the opposition leader is accused of corruption in several other cases. He told the court that the judiciary can send a strong message by giving a fair judgement in the case. Reddy also said that the petitioner (Naidu) has violated the conditions of the temporary bail and the police have also filed a case in this regard. The high court reserved its verdict after the arguments were concluded in the case.

120 'One Station One Product' Stalls Promoting Local products across 109 stations on SCR

(By Our Skyline Staff Reporter) Hyderabad, November.16: Around 4200 direct beneficiaries have availed business opportunities through these 120 OSOP stalls i.e., 1435 through 41 stalls in Telangana, 1960 through 56 stalls in Andhra Pradesh, 700 through 20 stalls in Maharashtra, 105 through 03 stalls in Karnataka In a novel initiative to promote local/indigenous products by providing a market and creating additional income opportunities for the marginalized sections of society, 'One Station One Product' scheme was launched by the Ministry of Railways. The concept which was announced in the union budget of 2022-23 has gained popularity since then. Starting with six railway stations across SCR, there has been enormous response from the local populace and now, 'One station One Product' Stalls are being operated at 109 Railway stations with 120 stalls. In the State of Telangana, 33 Railway stations including Secunderabad, Hyderabad, Kacheguda, Warangal, Nizamabad, Gadwal etc., are covered with 41 stalls of one station one product thereby giving a major boost to livelihood and welfare of local artisans. Some of the products include handlooms by local weavers such as traditional Narayanpet, Gadwal and Pochampalli sarees; Millet based food products; TSCO handlooms, Bhadrachalam bamboo crafts; temple deity idols; forest collections, Handi crafts; Nirmal toys, local delicacies etc. In the State of Andhra Pradesh over SCR jurisdiction, 53 Railway stations including Vijayawada, Tirupati, Kurnool, Guntur, Anantapur, Nellore etc., are covered with 56 stalls of one station one product thereby giving a major boost to livelihood and welfare of local artisans. Some of the products include Jute products, Kalamkari products, Etikoppaka toys, handmade wooden cutlery, millet based products etc.
In the state of Maharashtra over SCR jurisdiction, 20 Railway stations including Nanded, Aurangabad, Himayatnagar, Nagarsol, Mudkhed etc., are covered with 20 stalls of one station one product thereby giving a major boost to livelihood of local people. Some of the products include Handloom products, mats, Rajgira Laddu, Jowar Powder, Papads etc. In the State of Karnataka over SCR jurisdiction, 03 railway stations viz., Bidar, Yadgir and Raichur are covered with 03 stalls of one station one product thereby providing opportunity to local people. Some of the products include Handloom sarees, Bidri Handicrafts, handmade jewellery etc. Under this scheme, Indian Railways is providing uniquely designed sale outlets with distinctive look, feel and logo at stations as per the design developed by NID/Ahmedabad for showcasing, selling and giving high visibility to indigenous/local products. Allotment is done to all applicants by tendering process, who meets the objectives of the scheme on rotation basis by draw of lots at stations. In the OSOP Policy, it is envisaged that the benefit of this scheme must reach the target groups i.e. those at the bottom of the pyramid and to provide opportunity to all applicants. To achieve this objective, various public outreach measures including advertising in newspapers, social media, public announcements, press notifications, personal visits to artisans, etc. have been adopted by the Railway Authorities. The products category would be indigenous/ local to that place and could include artefacts, handicrafts, textiles and handlooms, toys, leather products, traditional appliances /instruments, garments, gems and jewellery, etc made by local artisans, weavers, craftsmen, tribes, etc and processed, semi processed and other food products indigenously made/ grown in the area. Shri Arun Kumar Jain, General Manager called upon the youth engaged in the local craft and artisanship to utilize the opportunities provided by the Railways. It is an unique opportunity to popularize the local craft and culture, which will provide an opportunity to serve the surrounding places among the travelling passengers.

Shriram Finance Limited

SHRIRAM Finance
SHRIRAM City MONEY WHEN YOU NEED IT MOST

Head Office: Level-3, Wockhardt Towers, East Wing C-2 Block, Bandra Kurla Complex, Bandra (East), Mumbai 400 051; **Tel:** 022 4241 0400, 022 4060 3100 ; **Website:** http://www.shriramfinance.in **Registered Off.:** Sri Towers, Plot No.14A, South Phase Industrial Estate, Guindy, Chennai 600 032. **Branch Off:** 3rd Floor, Blue Moon ,Raj Bhavan Road, Next to ITC Kakatiya Hotel,Begumpet, Hyderabad- 500016.

APPENDIX-IV-A [SEE PROVISION TO RULE 8(5) & 9(1)] AUCTION NOTICE FOR SALE OF IMMOVABLE PROPERTIES

NOTE: It is informed that "SHRIRAM CITY UNION FINANCE LIMITED" has been amalgamated with "SHRIRAM TRANSPORT FINANCE LIMITED" as per order of NCLT, Chennai. Subsequently the name of "SHRIRAM TRANSPORT FINANCE LIMITED" was changed as "SHRIRAM FINANCE LIMITED" with effect from 30.11.2022 vide Certificate of Incorporation pursuant to change of name dated 30-11-2022.

E-Auction Notice for Sale of Immovable Assets under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with provision to Rule 9 (1) of the Security Interest Enforcement Rules, 2002.

Notice is hereby given to public in general and in particular to the Borrower/s and Guarantor/s that the below described immovable properties mortgaged/ charged to the Shriram Finance Limited. The physical possession of which have been taken by the Authorized Officer of Shriram Finance Limited(Earlier known as Shriram City Union Finance Limited) will be sold on **"As is where is', "As is what is", and "Whatever there is" basis in e-auction on 04/12/2023 between 11 AM to 1 PM** for recovery of the balance due to the Shriram Finance Limited from the Borrower/s and Guarantor/s, as mentioned in the table, Details of the Borrower/s and Guarantor/s, amount due, short description of the immovable property and encumbrances known thereon, possession type, reserve price and earnest money deposit and increment are also given as:

Name of Borrowers/ Co-Borrowers/ Guarantors/Mortgagers	Date & Amount of 13(2) Demand Notice	Earnest Money Deposit Details (EMD) Details.	Date & Time of Auction	Contact Person and Inspection date
1) M/S. LAKSHMI ENTERPRISES, REP BY IT'S PROPRIETOR M.LAKSHMI TRIVENI, W/o.MUMMANENI RAKESH, R/O.D.NO.1-341/1, GANNAVARAM ROAD, AGIRIPALLI VILLAGE & MANDAL, KRISHNA [DT]-.521211. 2) MUMMANENI LAKSHMI TRIVENI, W/o.MUMMANENI RAKESH. 3) MUMMANENI SURESH, S/o.MUMMANENI VENKATA RATNAM. Both are R/O.D.NO.11-185/2 [NEW] & 11-185 [OLD], REVENUE WARD NO.1, LAKSHMI TALKIES AREA, VUYYURU NAGARA PANCHAYATHI & MANDAL, KRISHNA [DT]-521165. Date of Possession & Possession Type 18.07.2023 - Physical Possession Encumbrances known Not Known	To pay Rs. 40,56,861/- (Rupees Forty Lacks Fifty Six Thousands Eight Hundred and Sixty One only) , with further interest under reference of Loan A/c No:- RSVIJTF 20100 50002 – Demand Notice Dated:- 09-12-2021	EMD amount to be deposited by way of RTGS/ NEFT to the account details mentioned herein below in favour of Shriram Finance Limited BANK NAME- AXIS BANK LIMITED BRANCH- DR. RADHAKRISHNAN SALAI, MYLAPORE, CHENNAI BANK ACCOUNT NO- Current Account No. 006010200067449 IFSC CODE- UTIB0000006	04th Dec. 2023 Time: 11.00 a.m. to 01.00 p.m.	R.Suresh Babu +91 7396091766. Aavula Ramu +91 984890 3539 Phani Kumar 9848998183 Customer care: 022 -40081572 Property Inspection Date: 29th Nov.2023 Time 11.00 a.m. to 01.00 p.m.

Description of Property

ALL THAT THE RCC HOUSE DOOR BEARING NO.11-185/2(NEW) & DOOR NO. 11-185 (OLD), ASST NO. 1144009402 (NEW) & OLD ASST NO. 1640, HAVING ADMEASURING AREA OF 281 SQ.YDS , IN R.S.NO.636/1, SITUATED AT REVENUE WARD NO.11,LAKSHMI TAKIES AREA, VUYYURU NAGARA PANCHAYATHI & MANDAL, KRISHNA DISTRICT,ANDHRA PRADESH , UNDER THE JURISDICTION OF JOINT SUB REGISTRAR OFFICE GANNAVARAM AND BOUNDED AS FOLLOWS. TOWARDS EAST : PANCHAYAT ROAD., TOWARDS WEST : BOUNDARY WALL OF CBM FIRM., TOWARDS SOUTH :PROPERTY OF GADE NAIDU., TOWARDS NORTH: ROPERTY OF KALIDINDI NAGARAJU

Reserve Price amount is Rs.57,56,500/- EMD amount: Rs.5,75,650/- Bid Increment Rs. 50,000/- and in such multiples
Last Date for Submission of EMD: 02nd December ' 2023 ,Time 10.00 a.m. to 05.00p.m.

STATUTARY 15 DAYS NOTICE UNDER RULE 9 (1) OF THE SECURITY INTEREST (ENFORCEMENT) RULES, 2002

The borrower/mortgagors/guarantors are hereby notified to pay the sum as mentioned above along with up to dated interest and ancillary expenses before the date of e-auction i.e . 04/12/2023, failing which the property will be auctioned/sold and balance dues, if any, will be recovered with interest and cost.
The Authorised Officer reserves the right to reject any or all bids without furnishing any further reasons. The online auction will be conducted on website (https://www.disposalhub.com) of our auction agency NEXXEN SOLUTION PVT. LTD. and for the place of Tender Submission/ for obtaining the bid form / Tender open & Auction, please visit the website https://www.disposalhub.com and for detailed terms and conditions of the sale please refer to the link http://www.shriramfinance.in/auction provided in the Shriram Finance Limited website.

Place : Vuyyuru
Date : 17.11.2023

Sd/- Authorised Officer
Shriram Finance Limited

మొదటి పేజీ తరువాయిలు

సీఎం జగన్ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శం

ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలను ఆయన గుండెల్లో పెట్టుకున్నారన్నారు. "కేబినెట్‌లోనూ, నామినేటెడ్ పోస్టుల్లోనూ వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చారు. పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వంలో అన్నీ స్కాములే. ఓటు వేయని వారికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దే. రాజకీయాలకు అతీతంగా పథకాలు అందించాం. చంద్రబాబు ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ఎవరైనా ఎస్సీల్లో పుట్టాలనుకుంటారా అన్నది ఎవరు?. దళితులను అడుగడుగునా అవమానించిన వ్యక్తి చంద్రబాబు" అంటూ తమ్మినేని దుయ్యబట్టారు. "సీఎం జగన్ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచింది. అధికారం కోసం కాదు ప్రజల సంక్షేమ గురించి ఆలోచించే నాయకుడు జగన్. వెనుకబడిన వర్గాలు ఇవాళ తలెత్తుకుని బతుకుతున్నారు. ఎరువులు, విత్తనాలు రైతుల ముందుకే వస్తున్నాయి. ప్రతీ ఇంటికీ, మూరుమూల గ్రామాలకి వైద్యం అందుతోంది. సంక్షేమంతో పేదవారికి ఆర్థిక స్వావలంబన లభించింది" అని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.

చంద్రబాబు మెడికల్ రిపోర్ట్స్‌పై అనుమానాలు

ఈ వంకలతో పక్కకి పోతోందన్నారు. పొలిటికల్ అవసరానికి సూడో మెడికల్ వ్యవహారం చేస్తున్నారని అందరూ గమనించాలని సజ్జల కోరారు. కంటికి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత రాజకీయ సమావేశాలు పెడుతున్నారని సజ్జల ఆరోపించారు. కంటికి శస్త్రచికిత్స చేయించుకునేందుకు బెయిల్ పొంది రాజకీయ భేటీలు నిర్వహించారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ వచ్చుంటే ఆయన ఏం చేసినా మేం అడగం. ఇప్పుడు కంటికి శస్త్రచికిత్స చేయకపోతే కళ్లు పోతాయని, చర్మవ్యాధులకు చికిత్స చేయకపోతే గుండె ఆగిపోతుందన్నట్టు నానా యాగీ చేసి బెయిల్ తెచ్చుకున్నారు' అంటూ సజ్జల విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ఓపెన్‌గా టీడీపీ తమతో ఉందని చెపుతున్నారని.. ఒకేసారి ఎంతమందితో సంసారం చేస్తారని విమర్శలు గుప్పించారు. పురంధేశ్వరి చంద్రబాబు అజెండా మాట్లాడుతుందని ఆయన ఆరోపించారు. చంద్రబాబు, పవన్‌కి ఉన్నది ఏపీ ప్రజలను మరోసారి మోసం చేయగలమనే బరితెగింపు మాత్రమేనన్నారు. ప్రభుత్వం, జగన్‌లపై ఆరోపణలు చేస్తే వాటిపై ప్రశ్నలకు సమాధానం చెప్పక్కర్లేదనే బరితెగింపు అని ఆరోపించారు. ఇలాంటివి చూసినప్పుడు సహజంగానే ఏదో ఒకటి అంటారు. ఏదైనా అంటే మాత్రం బుద్ధుడు అంతటివాడ్ని పట్టుకుని మాటలు అంటారా అని కోపాలు వస్తాయని సజ్జల వెటకారం చేశారు. టీడీపీ, జనసేన మేనిఫెస్టో కమిటీ భేటీపైనా సజ్జల విమర్శలు గుప్పించారు. మేనిఫెస్టో కోసం రెండు దేశాల అగ్రనాయకులు లాగా కూర్చున్నారని విమర్శించారు. ప్రజలకు చెవుల్లో క్యాలిఫ్లవర్ పెడుతున్నారా మీ మేనిఫెస్టోతో అంటూ ఎద్దేవా చేశారు.

నేడు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

హామీతో ఓబీసీ ఓట్లు తమకు పడతాయని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. మరో వైపు, ఛత్తీస్ ఘడ్ లో ఇప్పుడు రెండో విడత ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. నవంబర్ 7న తొలి విడతగా 20 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇప్పుడు మరో 70 అసెంబ్లీ స్థానాలకు రేపు పోలింగ్ జరగబోతుంది. రెండో విడతలో మొత్తం 958 అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 1.63 కోట్ల ఓటర్లు రేపు (శుక్రవారం) వీరి భవితవ్యం తేల్చనున్నారు. ఇక, మరోసారి అధికారాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్ తీవ్రంగా ప్రయత్నం చేస్తుంది. కానీ బీజేపీ మాత్రం అధికార పార్టీపై అవినీతి ఆరోపణలు చేస్తుంది. అయితే ఛత్తీస్ ఘడ్ లో రాహుల్ గాంధీ, సీఎం భూపేశ్ బఘేల్, ప్రియాంక గాంధీలు సైతం పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. బీజేపీ పార్టీ తరపున అమిత్ షా, జేపీ నడ్డా, హిమంత బిశ్వశర్మ, అనురాగ్ ఠాకూర్‌తో పాటు ఇతర నేతలు ప్రచారం చేశారు.

24 గంటల్లో బంగాళాఖాతంలో "మిధిలి తుఫాన్"

తూర్పు మేఘాలయ ప్రాంతాల్లో గురువారం నుంచి శనివారం వరకు తెలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో మత్స్యకారులు శనివారం వరకు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించింది. ప్రస్తుతం ఉన్న నమూనాల ప్రకారం తుఫాన్ బంగ్లాదేశ్ తీరం వైపు కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది.

బీజేపీ మేనిఫెస్టో విడుదల

రూ.18,000, పదో తరగతిలో రూ.10,000, 11వ తరగతిలో రూ.12,000, 12వ తరగతిలో రూ.14,000 అందజేస్తారు. ఇక వృత్తి విద్యలోకి అడుగుపెట్టాక రెండేళ్లలో రూ.50,000, 21 ఏళ్లు రాగానే రూ. 1 లక్ష చొప్పున అందిస్తారు. ప్రత్యక్ష నగదు బదిలీ: దీని కింద ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు, యూనిఫాంలను కొనుగోలు చేయడానికి ఏటా రూ. 1,200 ఆర్థిక సాయం అందిస్తారు. భామాషా హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్: ఆరోగ్య మౌలిక సదుపాయాల విస్తరణ, ఆధునీకరణ లక్ష్యంగా ఈ మిషన్‌లో రూ.40,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు బీజేపీ ప్రకటించింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్: పేపర్ లీక్ కేసులను త్వరితగతిన విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. మేనిఫెస్టో విడుదల సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ మేనిఫెస్టో అనేది ఇతర పార్టీలకు నామమాత్రపు వ్యవహారమని, కానీ బీజేపీ మేనిఫెస్టో అభివృద్ధికి రోడ్‌మ్యాప్‌గా పనిచేస్తుందని పేర్కొన్నారు. అలాగే గత ఐదేళ్లలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. రాజస్థాన్‌లో నవంబర్ 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 2013 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 163 సీట్లు గెలుచుకుని రాజస్థాన్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 200 మంది సభ్యులున్న సభలో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 73 సీట్లు గెలుచుకుంది. చివరికి బీఎస్పీ ఎమ్మెల్యేలు, స్వతంత్రుల మద్దతుతో గెహ్లాట్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రధాని మోదీ మ్యాజిక్ ట్రిక్.. ఫిదా అయిన చిన్నారులు

ట్విట్టర్(ఎక్స్)లో షేర్ చేశారు. ఈ ఏడాది రక్షా బంధన్ వేడుకల్లోనూ ప్రధాని మోదీ పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపారు. పిల్లలు ప్రధానికి ఘనస్వాగతం పలికి రాఖీ కట్టారు. అఖిల భారతీయ శిక్షా సమాగమ్ వేడుకలో భాగంగా కూడా ప్రధాని మోదీ పిల్లలతో ముచ్చటించారు. పిల్లల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాలను కల్పిస్తున్నామని వెల్లడించారు. సీఎం జగన్ మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు. కరెంటు, తాగు నీరు ఉన్నాయా? లేవా? అన్న వాటిపై ఆడిట్ చేయించాలన్నారు. ఇప్పటివరకూ తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలన్న సీఎం.. టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన అసోసియేషన్లు సమర్థవంతంగా పనిచేసేలా వారికి తగిన అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన ఆస్తిని ఎలా నిర్వహించుకోవాలన్న దానిపై వారికి అవగాహన ఇవ్వాలి" అని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశానికి గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, సీఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ దీవాన్ మైదీన్, టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీ జీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

అరకు వేలీలో డ్రోన్ ప్రదర్శన

అరకు వేలీ, నవంబర్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి): వికసిత భారత సంకల్ప యాత్రలో భాగంగా అరకు మండలంలో రైతులకు డ్రోన్ ద్వారా వివిధ వ్యవసాయ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ప్రధాని నరేంద్రమోదీ సంకల్పంతో దేశవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నారు దీనిని బుధవారం రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్ అబ్దుల్ నజీర్ జెండా ఊపీ అరకు నుంచి ప్రారంభించారు. ఇందులో భాగంగా బుదవారం అరకువేలీలోని చినలబుడు, పాచిపెంట గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం కోండెంపూడి వ్యవసాయ అధికారులు రైతులకు,గ్రామస్తులకు వివిధ వ్యవసాయ ప్రక్రియలపై అవగాహన కల్పించారు . మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ డిప్యూటి మేనేజర్ టి కిషోర్‌బాబు నేతృత్వంలో గరుడ ఏరోస్పెస్ సిబ్బంది గ్రామాల్లో డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో రైతులకు డ్రోన్ ద్వారా మందుల పిచికారి, విత్తనాల జల్లడం లాంటి ప్రక్రియలపై అవగాహన కల్పించారు. అరకువేలీ వికసిత భారత్ సంకల్ప యాత్ర పర్యవేక్షకులు, ఎంపిడిఓ శ్రీ సిహెచ్ వేంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులు వికసిత భారత్‌సంకల్ప యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఇందులో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

● విద్యా సంవత్సరం మొదలై నాలుగు మాసాలైనా నిర్లక్ష్యమా

● సిఎం జగన్‌కు లేఖ రాసిన టిడిపి నేత లోకేశ్

విజయవాడ, నవంబర్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి): విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై నారా లోకేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ రాశారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1,650 కోట్లు పెండింగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదని అన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులలిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపేశాయని అన్నారు. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలి. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉంది. నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉంది. టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, మీరు వచ్చాక నిలిపేశారు. విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ చేయలేదు. ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి.

దళిత యువకుడి ఆత్మహత్యపై ఆగ్రహం... దొమ్మేరులో మంత్రుల నిలదీత

మంత్రి నాగార్జునను అడ్డుకున్న కుటుంబ సభ్యులు

కాకినాడ, నవంబర్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరులో గురువారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్లెక్సీ వివాదంలో పోలీసులు తనను వేధించారనే మనస్తాపంతో ఎస్సీ యువకుడు మహేంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆ కుటుంబ సభ్యులను పరామర్శిం చేందుకు హోం మంత్రి తానేటి వనిత, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్, డీఐజీ గ్రామానికి రాగా, స్థానికులు, మృతుడి స్నేహితులు, కుటుంబ సభ్యులు వారిని అడ్డుకున్నారు. ఘటనకు వైసీపీ, పోలీసులే కారణమని ఆరోపించారు. ఘటనకు హోంమంత్రి బాధ్యత వహించాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రామంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ గ్రామస్థులు తీవ్రంగా ప్రతిఘటించడంతో, దాదాపు అరగంట పాటు మంత్రులు గ్రామం వెలుపలే వేచి ఉండాల్సి వచ్చింది. గ్రామస్థులు, పోలీసుల మధ్య తోపులాట జరగ్గా, ఆందోళనకారులను చెదరగొట్టారు. కొద్దిసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణిగిన అనంతరం మంత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి మేరుగ నాగార్జున రూ.10 లక్షలు చెక్కును వారికి అందజేశారు. ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ రూ.10 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని, ఘటనకు కారణమైన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. మృతుడి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. దొమ్మేరులో వైసీపీకి చెందిన ఓ ఫ్లెక్సీ చిరిగిపోయిన వివాదంలో, ఎస్సీ యువకుడు మహేంద్రను పొలం పనులు చేసుకుంటున్న సమయంలో పోలీసులు తీసుకెళ్లారు. తనకు ఈ వివాదంతో సంబంధం లేదని చెప్పినా, సాయంత్రం వరకూ స్టేషన్ లోనే ఉంచినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహేంద్ర పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానిక ఆస్పత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ, మహేంద్ర బుధవారం రాత్రి మృతి చెందాడు. దీంతో యువకుడు మృతదేహాన్ని పోలీసులు తెల్లవారుజామున దొమ్మేరు తీసుకురాగా, స్థానికులు నిరసన తెలిపారు. పోలీసుల తీరు వల్లే ఇలా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిపై రాళ్లు, సీసాలతో దాడికి దిగారు. ఈ క్రమంలో ఏఎస్పైకు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తీవ్ర ఉద్రిక్తతల మధ్యే అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు, జనసేన నాయకులు, ప్రజా సంఘాల నేతలు పరామర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్కిల్ కేసులో వాదనలు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు ఎదుర్కొంటున్నారని...దానికి మరింత వైద్యం చేయించుకోవాల్సి ఉందని అందువల్లే రెగ్యులర్ బెయిల్ కోరుతున్నట్లు హైకోర్టులో సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. 2018లో నుంచి విచారణ జరుగుతోందంటున్నారని.. ఇప్పటికే ఏం తేల్చలేకపోయారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వొద్దని.. మెడికల్ రిపోర్టులు తప్పుడువని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టులో వాదించారు. స్కిల్ స్కాం కేసులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మూడు 10 రూపాయలు నోట్లు ఉపయోగించి హవాలా ద్వారా కోట్లు చేతులు మార్చారని ఏఏజీ పొన్నవోలు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చిన్నప్ప అనే వ్యక్తి ద్వారా హైదరాబాద్‌కు తరలించారని, బోస్ అనే వ్యక్తి ఫోన్ మెసేజ్‌ల ద్వారా ఈ విషయం బయట పడిందని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. బోస్, కన్వేల్కర్ మెసేజ్‌ల ఆధారంగా మొత్తం డబ్బు హైదరాబాద్ చేరినట్లుగా తెలిసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సీమెన్స్ కంపెనీ కుంభకోణం జరిగిందని..నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించారని తెలిపిందన్నారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబాబు మధ్యంతర బెయిల్ పూర్తయ్యే లోపు తీర్పు ప్రకటించకపోతే.. మరోసారి చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

ఉత్తరకాశీకి థాయ్ రెస్క్యూ బృందాలు

(మొదటి పేజీ తరువాయి)

పడటంతోపాటు పలు సాంకేతిక సమస్యలు సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తు న్నాయి. తాజాగా థాయ్‌ల్యాండ్, నార్వేలకు చెందిన రెస్క్యూ బృందాలను అధికారులు ఇక్కడకు రప్పించాలని నిర్ణయించారు. 2018లో థాయ్‌లాండ్‌లోని ఒక గుహలో చిక్కుకున్న పిల్లలను రక్షించడంలో థాయ్‌లాండ్, నార్వేలకు చెందిన రెస్క్యూ నిపుణులు విజయం సాధించారు. ఇప్పుడు వీరు ఉత్తరకాశీలోని చార్‌ధామ్ రహదారిపై ఉన్న ఈ గుహలో చిక్కుకున్నవారిని బయటకు తెచ్చేందుకు సహాయం అందించనున్నారు. ఈ సొరంగంలో చిక్కుకున్న 40 మందిని వెలికితెచ్చేందుకు స్థానిక అధికారులు చేసిన ప్రయత్నాలు పూర్తి స్థాయిలో ఫలించకపోవడంతో థాయ్‌లాండ్, నార్వేలకు చెందిన రెస్క్యూ నిపుణుల సాయం తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఉత్తర థాయ్‌లాండ్‌లోని చియాంగ్ రాయ్ ప్రావిన్స్‌లోని థామ్ లుయాంగ్ నాంగ్ నాన్ గుహలో చిక్కుకున్న జూనియర్ అసోసియేషన్ ఫుట్‌బాల్ జట్టును రక్షించడంలో థాయ్‌కి చెందిన ఒక రెస్క్యూ కంపెనీ విజయం సాధించింది. నాడు ఆ రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేసేందుకు వారం రోజులు పట్టింది.

సాధారణ, స్లీపర్ తరగతి ప్రయాణీకుల సంఖ్యలో గణనీయమైన వృద్ధి: దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ, నవంబర్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే వివిధ వర్గాల ప్రయాణికులకు సేవలందించడంలో ముందంజలో ఉంది. జోన్ పరిధిలో అధిక సంఖ్యలో ప్రయాణికులకు రైలు సేవలను అందించడానికి, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, ప్రత్యేక రైళ్లను నడపడం, అదనపు స్టాపేజ్‌లు మరియు కోచ్‌ల సంఖ్య పెంపుదల వంటి అనేక చర్యలను చేపట్టింది. దీని పర్యవసానంగా, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల విభాగంలో గణనీయమైన వృద్ధిని సాధించింది మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనగా 2023-24 అక్టోబర్ వరకు సాధారణ మరియు స్లీపర్ తరగతి ప్రయాణీకుల సంఖ్యలో పెరుగుదలను నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో మొత్తం 15.75 కోట్ల మంది ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని అందించింది. ఇది జోన్ మొత్తం ప్రయాణికుల సంఖ్యలో 90.9%. ఇందులో జనరల్ అండ్ స్లీపర్ కోచ్‌లలో ప్రయాణించిన వారి సంఖ్య 14.32 కోట్లు మరియు ఎసి కోచ్‌లలో ప్రయాణించిన వారి సంఖ్య 1.43 కోట్లు . ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే జోన్‌లో నాన్ ఏసీ కోచ్‌లలో 1.01 కోట్లు మరియు ఏసీ కోచ్‌లలో 27 లక్షల అదనపు ప్రయాణికులు రాకపోకలు సాగించారు. దక్షిణ మధ్య రైల్వే గమ్యస్థానాల వారీగా మరియు పండుగల వంటి ప్రత్యేక సందర్భాలలో ప్రయాణీకుల అధిక డిమాండ్ ఉన్న మార్గాలను నిరంతరం పర్యవేక్షిస్తోంది. దీని ప్రకారం, వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే రోజుకు 664 రైళ్లను నడిపింది. రోజు వారీగా నడపబడుతున్న మొత్తం రైళ్లలో, 349 మెయిల్/ఎక్స్ ప్రెస్ రైళ్లుబీ 209 ప్యాసింజర్ ప్రత్యేక రైళ్లు మరియు 106 ఎమ్.ఎమ్.టి.ఎస్. రైలు ఉన్నాయి. భారతీయ రైల్వేలు జాతీయ స్థాయిలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా రోజుకు 10,748 రైళ్లను నడుపుతోంది. సాధారణ మరియు స్లీపర్ క్లాస్ కోచ్‌లలో మొత్తం 372 కోట్ల మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థలాలకు చేరవేసింది. అదే సమయంలో 18.2 కోట్ల మంది ప్రయాణికులు ఏసీ కోచ్‌లలో ప్రయాణించారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోల్చినప్పుడు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ వరకు 38 కోట్ల మేర ప్రయాణికులు నాన్ ఎసి కోచ్‌లలో (సాధారణ అండ్ స్లీపర్) మరియు 3.1 కోట్ల మేర ప్రయాణికులు ఎసి కోచ్‌లలో అదనంగా ప్రయాణించారు.

ఆనం వెంకటరమణారెడ్డికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి సవాల్

విజయవాడ, నవంబర్ 16 (నేటి మనదేశమ్ ప్రతినిధి): టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి ఆరోపణలపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పందించారు. వెంకట రమణారెడ్డి ఆరోపణలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. దేవాదాయశాఖ చట్టం మేరకు టీటీడీ ఈవోగా నియమితులవ్వాలంటే జిల్లా కలెక్టర్ లేదా సమాన హోదాలో పని చేసి వుండాలన్నారు. 1991 బ్యాచ్‌కి చెందిన తాను ప్రిన్సిపల్ సెక్రటరి హోదా కంటే ఎక్కువ హోదాలో వున్న పోస్టులో భాధ్యతలు నిర్వర్తించాననని ఆయన చెప్పారు. తన నియామకంపై హైకోర్టులో పిల్ దాఖలు చేస్తే దానిని హైకోర్టు కొట్టివేసిందన్నారు. 2014లో ఢిల్లీ కంటోన్మెంట్ డిఫెన్స్ సీఈఓగా వున్నప్పుడు అక్రమ కట్టడాలపై చట్టపరంగా చర్యలు తీసుకున్నామన్నారు. 2020లో వారు కోర్టులో ప్రైవేట్ కేసు వేస్తే దానికి సంబంధించి సమన్లు గత ఏడాది జారీ చేశారన్నారు. సమన్లు స్క్వాష్ చేయాలని కోర్టులో కేసు వేస్తే దానిపై స్టే విధించారన్నారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. "నేను టీటీడీలో అవినీతి చేసానని ఆరోపిస్తున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

SHRIRAM City MONEY WHEN YOU NEED IT MOST

ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051, Tel : 0224241 0400, 022 4060 3100. **వెబ్‌సైట్ :** http://www.shriramfinance.in, **రిజిష్టర్డ్ ఆఫీస్:** శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032. **బ్రాంచ్ కార్యాలయము:** 3వ అంతస్తు, బ్లూమూన్, రాజ్‌భవన్ రోడ్డు, ఐటిసి కాకతీయ హోటల్ తరువాత, బేగంపేట్, హైదరాబాద్ - 500016.

అపెండిక్స్- IV-A [రూల్ 8(5) & 9(1)కు ఉన్న ప్రొవిజన్ చూడండి] **స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు నోటీస్**

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా NCLT, చెన్నై కోర్టు ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ని "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనం చేయడమైనది. తదుపరి, తేది 30-11-2022 నుండి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికెట్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్" పేరును "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా తేది 30-11-2022 నుంచి మార్చబడినది.

సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు నియమం 9(1) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 (పేర్కొన్న నియమాలు) అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు ఈ-వేలం విక్రయ నోటీసు. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకముగా రుణగ్రహీతలకు మరియు హామిదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద వివరించబడిన ఆస్తులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టబడినవి/చార్జ్ చేయబడినవి. **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇదివరలో శ్రీరామ్ సిటి యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలవబడేది) అధీకృత అధికారి గారు సదరు ఆస్తులను భౌతికంగా స్వాధీనపరుచుకొన్నారు. కావున వాటిని **"ఉన్నవి ఉన్నట్లు", "ఎలా ఉంటే అలా"** మరియు **"అక్కడ ఏమి ఉన్నా గాని"** అనే పద్ధతిలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు పట్టికలో పేర్కొన్న సదరు రుణగ్రహీతలు మరియు హామిదారులు నుండి బాకీ ఉన్న సొమ్మును రికవరీ చేసుకొనుటకు **04-12-2023 తేది ఉదయం 11 గం॥ నుండి మధ్యాహ్నం 1 గం॥ల మధ్య** ఈ-వేలం ద్వారా అమ్మకం చేస్తున్నారు. కావున రుణగ్రహీతలు మరియు హామిదారులుకు తెలియచేయునది ఏమనగా, బాకీ ఉన్న సొమ్ము స్థిర ఆస్తుల యొక్క క్లుప్త వివరణ మరియు ఆస్తులపై ఉన్న భారాలు, స్వాధీన విధానము, రిజర్వ్‌ధర మరియు ధరావతు సొమ్ము, వేలం జరిపే తేది మరియు సమయము ఈ క్రింద ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/హామిదారులు/ తనఖాదారుల పేర్లు	13(2)డిమాండ్ నోటీసు తేది మరియు సొమ్ము(అమౌంట్)	ధరావతు సొమ్ము జమ (ఇయమ్‌డి) వివరాలు	వేలం తేది మరియు సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) M/s లక్ష్మి ఎంటర్‌ప్రైసెస్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ యం. లక్ష్మి త్రివేణి, W/o ముమ్మనేని రాకేష్, నివాసం: డోరు నెం. 1-341/1, గన్నవరం రోడ్డు, అగిరిపల్లి గ్రామం & మండలం, కృష్ణా (జిల్లా) -521211. 2) ముమ్మనేని లక్ష్మి త్రివేణి, W/o ముమ్మనేని రాకేష్, 3) ముమ్మనేని సురేష్, S/o ముమ్మనేని వెంకటరత్నం, ఇరువురి నివాసం: డోరు నెం. 11-185/2 (కొత్తది), 11-185 (పాతది), రెవెన్యూ వార్డు నెం.1, లక్ష్మి టాకీస్ ఏరియా, ఉయ్యూరు నగర పంచాయతీ మరియు మండలం, కృష్ణా (జిల్లా) - 521165 **స్వాధీనత తేది & విధానము:** 18-07-2023 భౌతిక స్వాధీనము **ఇతర తాకట్టు వివరాలు:** తెలియదు	రూ. 40,56,861/- (నలభై లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీతో పాటు, (లోన్ అకౌంట్ నెం. RSVIJTF 2010050002) డిమాండ్ నోటీస్ తేది: 09-12-2021	ధరావతు సొమ్ము RTGS /NEFT ద్వారా ఈ క్రింద ఇవ్వబడిన అకౌంట్ వివరాల ప్రకారము శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరు మీద చెల్లించవలెను. **బ్యాంక్ పేరు:** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, **శాఖ:** డా॥ రాధాక్రిష్ణన్ సలాయ్, మైలాపూర్, చెన్నై. **బ్యాంకు అకౌంట్ నెం.** కరెంట్ ఖాతా నెం. **006010200067449** IFSC code: UTIB0000006	04 డిసెంబర్ 2023 సమయం: ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల వరకు	ఆర్. సురేష్ బాబు +91 7396091766 అవుల రాము +91 984890 3539 ఫణి కుమార్ 9848998183 కస్టమర్ కేర్ నెం. 022 - 40081572 ఆస్తులను పరిశీలించుకొనుటకు తేది 29 నవంబర్ 2023 ఉదయం 11:00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.ల వరకు

ఆస్తి వివరాలు

ఆర్‌సిసి ఇల్లు డోరు నెం. 11-185/2 (కొత్తది), & డోరు నెం. 11-185 (పాతది), అసెస్‌మెంట్ నెం. 1144009402 (కొత్తది) & పాత అసెస్‌మెంట్ 1640, విస్తీర్ణం 281 చ.గ.లు కలదు. ఇది ఆర్.ఎస్.నెం. 636/1లో రెవెన్యూ వార్డు నెం.11, లక్ష్మి టాకీస్ ఏరియా, ఉయ్యూరు నగర పంచాయతీ మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో కలదు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గన్నవరం పరిధిలో కలదు. మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నవి. తూర్పు వైపు: పంచాయతీ రోడ్డు, పడమర వైపు: సిబియం సంస్థ యొక్క హద్దు గోడ, దక్షిణం వైపు: గాదె నాయుడు గారి ఆస్తి, ఉత్తరం వైపు: కలిదిండి నాగరాజు గారి ఆస్తి

రిజర్వ్ ధర మొత్తం: రూ. 57,56,500/- : ఇయమ్‌డి మొత్తం: రూ. 5,75,650/- బిడ్ ఇంక్రిమెంట్ రూ. 50,000/- మరియు ఇతర అనేకములు

ఇయమ్‌డి సమర్పించుటకు చివరి తేది: 02 డిసెంబర్ 2023, సమయం ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు

నియమం 9 (1) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 అనుసరించి 15 రోజుల చట్టబద్ధ నోటీసు

రుణగ్రహీతలకు మరియు హామిదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా పైన వివరించబడిన మొత్తం ఈ తేది వరకు వడ్డీతో పాటు మరియు అనుబంధ ఖర్చులు, ఇ-వేలం తేది 04-12-2023 కు ముందుగా చెల్లించవలెను. లేనిచో ఆస్తులను వేలం/అమ్మకం ద్వారా ఇంకా రావలసిన బకాయిలను వడ్డీ మరియు ఖర్చులతో సహా రికవరీ చేయబడును. అధీకృత అధికారి గారు ఏ ఇతర కారణాలు లేకుండానే ఏదైనా లేదా అన్ని బిడ్స్ తిరస్కరించుటకు హక్కులు కలిగి ఉన్నారు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజన్సీ NEXXEN సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.disposalhub.com)లో నిర్వహించబడుతుంది. మరియు టెండరు దాఖలు చేయడానికి/ బిడ్ ఫారం కొరకు/టెండరు ఓపెన్ మరియు వేలం కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.disposalhub.com ను చూడగలరు. మరియు విక్రయము యొక్క సవిరమైన షరతులు మరియు నియమ, నిబంధనల కొరకు, దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లోని లింక్‌ను https://www.shriramfinance.in/auction ను చూడండి.

స్థలం : ఉయ్యూరు
తేది : 17-11-2023

సంతకం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్